చలిజ్వరము.

(Malaria.)

మధుమేహము. రాజయక్ష్మ

(Diabetes.) (Consumption.)

ప్రపంచమంతటను విరివిగా వ్యాపించిన వ్యాధులు [illegible] మున్నవి. అందు ౧. చలిజ్వరము. ౨. మధుమేహము, లేక [illegible] 3. రాజయక్ష్మ. ఈ మూడు వ్యాధులను [illegible] చును తగు ప్రయత్నములు జరుగుచున్నవి. ఇట్టి [illegible] వ్యాధులను గురించి మన ప్రాచీన మహర్షులు కనుగొనిన [illegible] బహు [illegible] చే [illegible] మన ఆయుర్వేదీయ [illegible] ననుసరించిన చికిత్సలు [illegible] స్వానుభవమునంగల [illegible] లను మొదలు [illegible] వ్యాధుల [illegible] పాయములను [illegible] «చలిజ్వరము» «మధుమేహము» «రాజయక్ష్మ» [illegible] వివరింపంబడియున్నవి.

ఈ మూడు పుస్తకములును ఉచితముగా [illegible].

ఆయుర్వేదాశ్రమం. మదరాసు. | వైద్యరత్న, పండిత డి. గోపాలాచార్యులు, ఎ. వి. యస్., ఎ. ఎమ్. బి.

AYURVEDA

The Arshaic System of Hindu Medicine

Ayurveda Marthanda Bhishangmani

Pandit D. Gopalacharlu, A. V. S.

AYURVEDA

The Arshaic System of Hindu Medicine

AN ESSAY

BY

Ayurveda Marthanda Bhishangmani

Pandit D. Gopalacharlu, A. V. S.,

Principal, S. K. P. D. Ayurvedic College, and Ayurveda Doctor and Senior Physician, S. K. P. D. Hospital, Madras; Examiner, Mysore Ayurvedic Vidvat Examinations; Commentator on Madhava Nidana, Susrutha Samhita, &c., and Gold Medalist in the Various Industrial and Agricultural Exhibitions in India.

MADRAS:

THE AYURVEDIC PRINTING WORKS

[illegible], Acharappan Street.

 1910. [Price As. 4.

ఆయుర్వేదము

అను శాస్త్రీయ [illegible] వ్యాసము

చెన్నపురి యస్. కే. పి. డి. ఆయుర్వేదకాలేజి ప్రిన్సిపాల్,

యస్. కే. పి. డి. హాస్పిటల్ ప్రధానవైద్యులును,

మైసూరు ప్రభుత్వమువారి సంస్కృత విద్యార్థులకును

ఆయుర్వేద విద్యార్థులకును,

భారతఖండమందలి [illegible]

[illegible]

[illegible]

ఆయుర్వేదమార్తాండ, భిషక్[illegible]

పండిత డి. గోపాలాచార్యులు, ఎ. ఎ. యస్. గారిచే


రచితము

చెన్నపురి

ఆయుర్వేదముద్రాక్షరశాల

౮౮, అనాగప్ప వీధి.

 ౧౯౧౦. [వెల ౪ అణాలు.



PREFATORY NOTE.

In the following pages is printed an article I contributed to the New Year number of *Andhra Patrika* of Bombay. In it, I have sought to prove that the Ayurvedic system of Hindu Medicine is as old as the Vedas. Our ancient Rishis considered it absolutely necessary for every Hindu to attend to the preservation of health in order to prolong life as this is essential to the due performance of Dharmas or duties enjoined by Shastras [illegible]. Following in the wake of the Rishis who wrote valuable treatises on all the various departments of medical Science, eminent physicians of old have left us a mine of medical literature. In this article I have shown the comprehensiveness of the Science as propounded by our ancients and the high esteem in which this system of treatment was held by our forefathers. I have drawn special attention to the fact that Surgery was not unknown to the Hindu physicians of old. Well known treatises Susruta and others describe delicate operations, the instruments to perform them and various sterelizing processes for preparing the instruments before use. I sincerely hope that some eminent doctor conversant both with the Western and Eastern systems of Medicine would make a thorough study of these ancient modes of Surgical treatment and do all that is necessary to modernise the Ayurvedic Surgery in order to save it from unmerited oblivion and obloquy to which it has till now been consigned.

Madras,
1st October, 1910.

Pandit D. GOPALACHARLU

పీఠిక.

[illegible]

చెన్నపట్టణము,
1910 సంII అక్టోబరు 1 తేది.

పండిత డి. గోపాలాచార్యులు.

శ్రీః

ఆయుర్వేదము.

ఆయుర్వేద మన నేమో, ఎది పుట్టుపూర్వోత్తరములేవో, అందుగల విషయ విశేషంబు లెవ్వియో, అందలి ప్రధానాంశంబు లెవ్వియో, తెనుగునాటి సమయమునందున్న జనులు సులభముగ తెలిసికొనుట యావశ్యకమని యున్నను ప్రస్తుతము గ్రంథవిస్తరభీతిచేత నొక్కింత మాత్రము సంక్షేపముగ వ్రాయుచున్నాము.

ఆయుర్వేద శబ్ద నిరుక్తి. ఆయుః వేదః అను రెండు పదములచే సమాసము యగును "ఆయుర్వేదః" అను నిది సమాసమగును. 'ఆయుః' అనిన ప్రాణము 'వేదః' అనిన జ్ఞానము అను వ్యుత్పత్తి చేత ఆయుష్షును (అనగా, శరీరేంద్రియ సత్వాత్మ సంయోగము ధారిజీవితము నిత్యగ అనుబంధము పర్యాయములు గల యాయుర్వేదమో అనుప్రమాణములు సమస్తించి చేసి, హితము, అహితము, సుఖము, దుఃఖము, ప్రకటింపజేయుచున్నదో ఆయుష్షు పెంపొందించు, దీని తెలిసికొను నదియే ఆయుర్వేదమని చెప్పబడుచున్నది.

ఆయుర్వేదమునకు ప్రాచీనత. " ఋగ్వేద సామయజుర్వేద అథర్వణములు " అను వ్యాసస్మృతి వచనప్రకారము చేత సనాతనకాలమునుండి వచ్చినట్టిదియు మనుష్యులకు ఉపయోగకరమగు ... ములయందలి చరిత్రకారులచే గ్రహింపబడి యున్న ...

బడుచున్నట్టియు ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అథర్వవేదములనెడి నాలుగువేదములలో మొట్టమొదటిదగు ఋగ్వేదమునకు ఆయుర్వేదము ఉపవేదమని తెలియుచున్నది.

అనాదియగు ఋగ్వేదమున కుపవేదమగుటచేతను ఋగ్వేద అథర్వ వేదాదులయందు "అ. 6. మ 22 సుమిత్రియాన ఆపఓషధయస్సంతు" యజుర్వేదమునను. "త్రిర్నో అశ్వినా దివ్యాని భేషజా" అని 1-3-4 ఋగ్వేదమునను "సర్వమాయుశ్శేతి యఏవం విద్వానుష్ణిహాభిరుపతే" ఐ. బ్రా. 1-5. అనియు వైద్యప్రతిపాదకములగు శ్రుతులు పెక్కులుగాఁ గానంబడుట చేతను ఈ ఆయుర్వేదముకూడ నతి ప్రాచీనతమ మని యూహింపఁదగియున్నది.

ఆయుర్వేదమున కుపవేదత్వనిర్ణయము.

మొట్టమొదట మహాత్ములు పారలౌకిక సుఖావహములగు శ్రుతులనన్నిటిని ఋగ్యజుస్సామాథర్వ సంహితలుగ సమకూర్చినపిదప నిహసుఖములనన్నిటిని బోధించెడు మిక్కిలి పెక్కుసుగనుండు మిగిలిన శ్రుతులలో చికిత్సాద్యారోగ్యభాగముల ననుకూలించిన శ్రుతి సముదాయమున కాయుర్వేదమనియు, గానమునకు సంబంధించిన శ్రుతులకు గాంధర్వవేదమనియు, అస్త్రశస్త్రములకు సంబంధించిన శ్రుతిసమూహమునకు ధనుర్వేదమనియు శిల్పమునకు సంబంధించిన శ్రుతిజాలమునకు స్థాపత్యవేదమనియు తెలియుచున్నయది. ఈరీతి నాలుగువేదములయుపలక్షణము సమ

కూర్పబడిన ఆయుర్వేద, గాంధర్వవేద ధనుర్వేద స్థాపత్య వేదములు నాలుగింటికిని నుపవేదములనియు నవి యంతరంగములుగా జ్యోతిషాదులను వేదాంగములనియు నాలుగు వేదములు ఋషిపుంగవులు వ్యవహరించిరని తెలియవచ్చుచున్నది. అట్లగుటచే ఋగ్వేదాదులయందు నాయుర్వేదప్రతిపాదకములగు శ్రుతులు లేక యుండవచ్చును.

అట్టి శ్రుత్యాత్మకమగు నాయుర్వేదము ఆనుపూర్వికముగ ఋగ్వేదాదులవలె గానరాకున్నను ఋగ్వేదాదులయందు చికిత్సా బోధక శ్రుతులు తఱచుగ గానంబడుట చేతను శ్రుత్యాత్మకమగు నాయుర్వేదము కూడ నున్నట్లు యూహింపవలెను.

ఆయుర్వేదోపదేశ పరంపర.

తాదృశ శ్రుత్యాత్మకంబగు నాయుర్వేదంబును బ్రహ్మమూర్తి చతుర్ముఖునకును, చతుర్ముఖుండు దక్షప్రజాపతికిని, దక్షుండు అశ్వినీదేవతలకును, అశ్వినీదేవతలు సహస్రాక్షునకును, ఇంద్రుండు ఆత్రేయులకును, ఆత్రేయులు అగ్నివేశులకును, అగ్నివేశులు భేడజాతూకర్ణ ధన్వంతరి చరకసుశ్రుతులు మొదలగువారలకును, క్రమప్రాప్తంబుగ నుపదేశించినట్లు పరంపర తెలియుచున్నది.

ఈ యాయుర్వేదము శ్రుత్యాత్మకమగుటచేతను, సర్వజ్ఞులకును తెలిసికొనుటలో నుత్కృష్టమైనదగుటచేతను, శస్త్ర చికిత్స, కాయచికిత్స, రసాయన చికిత్స, మొదలగు చికిత్సల

న్నియు పరస్పరముగ సంకలితమ్ములుగ నుండుటఁ గాని చతుర్ముఖుండు గూఢమగు సూత్రాత్మకమగు నాయుర్వేదమును ప్రత్యేకప్రత్యేకములగు శస్త్రచికిత్స, కాయచికిత్స, బాలచికిత్స, నేత్రశ్రోత్రాది చికిత్సలను నాచరించుటలో వైద్యులకు నధికమగు సౌకర్యంబు లుండునట్లును సర్వజన సుబోధంబుగ;

1. శల్యతంత్రము = (Science of Surgery.)
2. శాలాక్యతంత్రము = (Science of Eye, Nose, Throat &c. Diseases.)
3. కాయ చికిత్స. = (General Treatment.)
4. భూతవిద్య = (Demoniacal Diseases.)
5. కౌమారభృత్యము = (Management of Children.)
6. అగదతన్త్రము = (Texicology.)
7. రసాయనతన్త్రము = (Science of Reguvoration.)
3. వాజీకరణతంత్రము = (Science of Aphrodisiacs.)

అను నెనిమిది విధములుగ విభజించి లక్షశ్లోకములు గలిగి వేయి అధ్యాయములుగ నేర్పడిన "బ్రహ్మసంహిత" యను గ్రంథమును వెల్లడిపఱచినట్లు సుశ్రుతాది గ్రంథములనుండి తెలియవచ్చుటయే కాని ఆయానుపూర్వికమగు గ్రంథమాత్రము ఈ ప్రాంతములఁ గానరాకున్నది.

శల్యతంత్రాదుల వివరము.

1. శల్యమనఁగా, నానావిధములగు గడ్డి, కొయ్యలు, రాళ్లు, ఇసుక, ఇనుము మొదలగు లోహములు, పెంకులు, ఎముకలు, వెండ్రుకలు, గోళ్లు మొదలగునవి శరీరమునందనేక కారణములచేఁ బ్రవేశించి, వివి

ధ రూపములుగఁ గలుగుచుండెడు శల్యములను, సింహాస్యము, కాకముఖము, మొదలగు యంత్రముల చేతను, క్షారము, అగ్ని మొదలగు ఇతర సాముగ్రుల చేతను, శల్యనివారణ రూపములగు చికిత్సలను బోధించు భాగము.

2. శాలాక్యమనఁగా, భుజములకు మీఁదనుండు చెవులు, ముక్కు, నోరు, నేత్రములు మొదలగు వానియందుఁ బుట్టెడు వ్యాధులను శమింపఁజేయు చికిత్సలను దెలుపు భాగము.

3. కాయచికిత్సయనఁగా, సర్వశరీరమునందును బుట్టెడు జ్వరము, అతిసారము, రక్తపిత్తము, క్షయము మొదలగు వ్యాధుల ప్రతీకారములను వివరించు భాగము.

4. భూతవిద్య యనఁగా, దేవ, అసుర, గంధర్వ, యక్ష, రక్షః, పితృ, పిశాచ, నాగ గ్రహాదిదుష్టగ్రహములచే పీడితులగుచున్న వారలయొక్క పిశాచనివృత్త్యుపాయ చికిత్సలను విభాగము చేయు భాగము.

5. కౌమారభృత్యమనఁగా, బాలుర సంరక్షణ, తల్లుల చనుబాలయొక్క దోషాదోషముల విభాగము, పాలవలన వచ్చెడి బాలురోగములు, మొదలగు వానిని దెలుపుచు వాని ప్రతీకారములను వివరించు భాగము.

6. అగదతంత్రమనఁగా, పాములు, తేళ్లు, సాలెపురుగులు, ఎలుకలు, మొదలగు వాని విషముల నశాంతిం

పాషాణము మొదలగుకందమూలపత్ర ధాతువిషములు, ఆవిష ములు గలిగించు దోషములవిభాగములు మొదలగునవి తెలి సికొను నుపాయములను ఆయాదోష ప్రతీకారములను, ప్రత్యే క ప్రత్యేక పదార్థములనుగలుపుటచేఁ గలుగు విషదోషాదుల ను, వివరించు భాగము.

7. రసాయన తంత్ర మనఁగా, ముదిమినిఁ బోఁగొట్టి ఆయుస్సును బుద్ధిని బలమునువృద్ధిపఱచి రోగములను నివర్తింపఁ జేయునట్టి ఔషధములను నిరూపించు భాగము.

8. వాజీకరణ తంత్రమనఁగా, అల్పమయిన, దోష ములచే దుష్టమయిన క్షీణమయిన రేతస్సుగలవారలకు ఆప్యా యనము,ప్రసాదము,ఉపచయము, వీనిని గలుగఁజేయు నిమిత్త మును, సంతోషమును గలుగఁజేయు నిమిత్తమును, ఏర్పడినట్టి యౌషధ భాగము.

ఇట్లు ఎనిమిది విధములుగ విభాగము చేయఁబడిన శాస్త్ర మందు చికిత్సకు ఎన్ని విధములగు, సాధనసామగ్రులకు సంగము లావశ్యకములోయవి యన్నియు లోపము లేకుండునట్లు పై ఎనిమిది తంత్రములుగ నేర్పాటుచేసి యితర వైద్యశాస్త్రి కారులయొక్క సాహాయ్య మవలంబింపకయే, పెక్కు గ్రంథ రత్నంబులు ఋషిపారంపర్యముగ రచియింపఁబడి యున్నయవి.

పైనెనిమిదివిధములగు సంగములతోఁ జేరిన చికిత్సా శాస్త్రమునందనేక గ్రంథములు గానవచ్చుచున్నను, వైదిక

కాలమున నాస్యులనుంగల జ్ఞానమును దెలియంజేయు శ్రుతులనేకములున్నను ప్రకృతకాలమునందు శస్త్రచికిత్సా కాయచికిత్సాదులను బోధించు శ్రుతులను గొన్నిటిని మాత్రము నుదాహరించుచున్నాఁడను.

శల్యతంత్రబోధక శ్రుతులు

"యజ్ఞస్య శిరోచ్ఛిద్యత తే దేవా అశ్వినావబ్రువన్ భిషజౌవైస్థ ఇదం యజ్ఞస్య శిరః ప్రతిధత్తమితి......తావేతద్యజ్ఞస్య శిరః ప్రత్యధత్తాం" యజు. 6-4-9 యజ్ఞపురుషుని శిరస్సు ఛేదింపఁబడినపుడు దేవతలు దేవవైద్యులని విఖ్యాతిగాంచిన యశ్వినీదేవతలను యజ్ఞపురుషుని శిరస్సును మరల సంధానము చేయుఁడని యానతిచ్చినచో వారలు వారి శస్త్రక్రియాకౌశలముచే యజ్ఞపురుషుని శిరస్సును సంధించిరనియు,

"సద్యోజంఘాం ఆయసీం విశ్పలాయై" ఋ. 1-అ 8-సూ. 186-116-5.

విశ్పలయను స్త్రీకి కాలువిరిగినపు డినుముచేఁ జేయఁబడిన కాలును అర్ధరాత్రికాలమునందే అశ్వినీదేవతలు సంధానము చేసిరనియు ఋగ్వేదప్రథమాష్టకమున,

"తస్మా అక్షీ నాసత్యా విచక్ష ఆధత్తమదస్రాభిషజానర్వాన్" అట్లే మఱి యొకసమయమునఁ గన్నుపోయినవారికి వేరొకటిదియగు కన్నును దెచ్చి యమర్చి అశ్వినీదేవతలు చికిత్స చేసిరనియు, శిరస్సంధాన అక్షిసంధాన శ్రుతులచే బోధితములగు విషయములచేత, శాలాక్యతంత్రమందలి శస్త్రకర్మము

వైశిష్ట్యము బోధింపఁబడుచున్నది. మఱియు జంఘాసంధాన బోధకమగు శ్రుతిచేత శల్యతంత్రసామాన్యమగు శస్త్రికౌశలము తేటపడుచున్నది.

రసాయనతంత్రబోధకశ్రుతి. "యువంచ్యవానమశ్వినా జరంతం పునర్యువానం చక్రథుశ్శచీభిః"—ఋ. 1-8-5. ముదిమితనము ననుభవించుచున్న చ్యవనుఁడను ఋషిని అశ్వినీదేవతలు చికిత్సా కుశలతచేత మరల యౌవనవంతునిగఁ జేసిరని తెలియవచ్చుటవలన రసాయనతంత్ర వైశిష్ట్యము అధికముగఁ గొనియాడఁదగియున్నది.

కాయచికిత్సాబోధకశ్రుతులు. "నక్తంజాతాస్యోషధే" అథ 1-5-23— గాత్రములయందుఁ బుట్టినపసుపు, గుంటకలగర, పాపర, నీలి, అనునోషధులారా, మీరు నాశరీరమునందలి కిలాసమును (బొల్లి) పలితము (తలనెఱయుట)ను, పోఁగొట్టి మరల స్వాభావికమగు రూపమును గల్గింపుఁడు.

"త్రిర్నో అశ్వినాదివ్యాని భేషజా ...
త్రిధాతుశ్శర్మ వహతంశుభస్పతీ. ఋ 1-34-6.

ఓ అశ్వినీదేవతలారా! శుభకరంబులగు నోషధుల కధిపతులగు మీరలు దేవలోకభూలోకములయందుఁ బుట్టిన యోషధులను మూఁడుసార్లు మాకొసంగుఁడు. అట్టి మూఁడువిధములగు నౌషధములచేత వాత, పిత్త, శ్లేష్మంబులను మూఁడుధాతువులను సుఖమునొందింపుఁడు. బృహస్పతిపుత్రుండగు శంయుఁడనువానికిం గలసౌఖ్యమును నాకువారునికిం గల్గింపుఁడు.

"వాత ఆవాతు భేషజం శంభు మయోభునో
హృదే ప్రణ ఆయూంషి తారిషత్" ఋ. 8-8-44.

వాయుదేవుండు రోగమును శమింపఁజేయునదియు, హృదయమునకు సుఖమును గల్గించునదియునగు నౌషధము నిచ్చుఁగాక. దానంజేసి మాకు అనంతంబుగ నాయువు వృద్ధి నొందుఁగాక.

ఇట్లు కీలాసనాశక, త్రిదోషశామక, హృదయ సుఖజనక చికిత్సావిశేషములు కాయచికిత్సయందలి గౌరవము నుద్ఘోషించుచున్నవి.

ఇట్లింగున వైదిక కాలమునందు ఋగ్వేదాదులు శస్త్రచికిత్స, కాయచికిత్స, ఊర్ధ్వాంగచికిత్సాదిబోధకములగు ఆయుర్వేద శాస్త్రముయొక్క అభివృద్ధి నుద్ఘోషించుటచేత వైద్యులు శస్త్రచికిత్స, కాయచికిత్స, నేత్రశ్రోత్రాది చికిత్సలయందు నేర్పరులు కారని యెవరు చెప్ప సాహసించెదరు?

ఈరీతి వైదిక కాలముననే యెక్కువ అభివృద్ధిగాంచిన యీ ఆయుర్వేద చికిత్సలు ఋషిపరంపరగ నభివృద్ధిని బొందుచున్నవనుటకు రెండువేల సంవత్సరముల పూర్వము విరచితములగు జగత్ప్రఖ్యాతములగు చరక సుశ్రుత వాగ్భటాదిగ్రంథములయందుండుగల రోగనివర్తకములగు ఔషధులను వానిచే జేయంబడు నౌషధములను గురించి చిరకాలమునకు పూర్వమే యూరోపువి నక్కలి గౌరవమును బొందినటులను, [illegible]

రోగములను కుదుర్చుటయందును మిక్కిలి నిపుణులనుటయు ఆబాలగోపాలము సుప్రసిద్ధముగ నిదర్శనములుగ నున్నయవి.

మఱియు సర్ విలియం హాంటర్ అను సుప్రసిద్ధహూణ చరిత్రకారుఁడు "భారతీయు లాయుర్వేదీయౌషధములయందును ఓషధితత్త్వ నిరూపణమునందును చిరకాలమునకుఁ బూర్వమే ఖ్యాతిగాంచిరనియు" నెండియు "హిందువులపదార్థతత్త్వశాస్త్రమును మనము దానివలనఁబొందినయుపకారమునుబట్టి చూచిన మొదల నుబ్బసరోగములకు నల్ల ఉమ్మెత్త ఆకుయొక్క పొగను పీల్చుట, పక్షవాత అజీర్ణవ్యాధులకు ముషిణిని యుపయోగించుట మొదలగు హిందువుల పురాతనచికిత్సలను ఐరోపాఖండమున వైద్యశాస్త్రజ్ఞులు నవీనముగ నవలంబించిరనుసంగతిని మనము జ్ఞప్తికిఁదెచ్చుకొనిన మొదల వారిచికిత్సలలో ననేకము లమూల్యగుణములు గలవిగానుండుట స్పష్టమగుచున్నది" అని లండన్ నగరమునందలి కింగ్సు కాలేజిలోనుండు ప్రొఫెసర్. జే. యఫ్. రాయల్. యం. డి. ఎఫ్. ఆర్. అండ్ యల్. ఎస్. అను ఓషధితత్త్వ శాస్త్రిపండితుఁడును నుడివెను.

ఈరీతిఁబాశ్చాత్యవైద్యవరులు కాయచికిత్సల నుద్దేశించి యుద్ఘోషించుచుండుటచేత నార్యులు ఔషధములచేఁజికిత్సలను జేయుటలో మిగులసమర్థులనుట మిక్కిలి పురాతన విషయమైన దగుటచే నాకాయచికిత్సనుగుఱించి ముచ్చటించుట ప్రకృతము మాని యక్కాలమున వారికిఁగల శస్త్రచికిత్సయందలి నేర్పరి

తనను ఉత్కృష్టత విస్తరింపనగు [illegible] ప్రయోగములు [illegible] అశస్త్రచికిత్సను సూత్రము వల్లనేమి సంప్రదాయము [illegible] శస్త్రచికిత్సను సవిస్తరముగ నుపయోగించు యంత్రములు, శస్త్రములు, క్షారములు, మొదలగు వానిని వాని భేదములు వాని ప్రయోజనములు మొదలగు వానిని సవిస్తరముగా వ్రాయుచున్నాడు.

శస్త్రచికిత్స యొనిమిదిభేదములు. “శస్త్రకర్మాష్టవిధం”

1. ఛేద్యము = నరుకుట = Incising.
2. భేద్యము = గంటుగాఁ జీల్చుట = Excising.
3. లేఖ్యము = గీకుట = Scraping.
4. వేధ్యము = గ్రుచ్చుట = Puncturing.
5. ఏష్యము = వెదకుట = Probing.
6. ఆహార్యము = [illegible] వెడలించుట = Extracting.
7. విస్రావ్యము = స్రవింపఁజేయుట = Secreting fluids.
8. సీవ్యము = కుట్టుట = Suturing.

అని శస్త్రములచే చేయఁదగిన కృత్యము లెనిమిదివిధములుగ సుశ్రుత. సూ. అగ్రోపహరణీయాధ్యాయమున వివరింపంబడెను.

యంత్రములు.

“యన్త్రశతమేకోత్తరం” సుశ్రుత. సూ. అ. 7 అనువాక్యముచేత యంత్రములు నూటయొకటనియు. యంత్రమనఁగా అనేకకారణములచేఁ జర్మమునందును మాంసమునందును ఎముకలయందును గ్రుచ్చుకొని మనస్సునకు శరీరమునకు విశేషముగ బాధించునట్టి శల్యములను(అనఁగా ఇనుప

మేకులు ముండ్లు ఎముకలు సీసపుగుండ్లు మొదలగువానిని) బయ
టికి వెడలదీయుటకు సాధనములైనవి. అందు.

1. స్వస్తికయంత్రములు 24 = Forceps.
2. సందంశయంత్రములు 2 = Tongs.
3. తాలయంత్రములు 2 = Hook-like instruments.
4. నాడీయంత్రములు 20 = Tubular (Syringes, enemas &c.)
5. శలాకాయంత్రములు 28 = Bougies.
6. ఉపయంత్రములు 25 = Minor surgical accessories- (thread, dressing cloth, Lint &c.)

ఈరీతి నూటయొక యంత్రము లారువిధములుగ నాయాచికిత్సల సౌలభ్యముకొఱకు నేర్పరుపఁబడెను.

మఱియు నాయంత్రములు "తాని ప్రాయశో లౌహాని భవన్తి; తత్ప్రతిప్రతిరూపకాణివా తదలాభే" "వ్యాలానాం మృగపక్షిణాం ముఖైర్ముఖాని యంత్రాణాం ప్రాయశః సదృశాని. తస్మాత్సామాన్యా దాగమాదుపదేశాదన్యయన్త్రదర్శనా ద్యుక్తితశ్చ కారయేత్" ఆయంత్రములు శాస్త్రప్రకారముగను ఆచారపరంపరగను వ్యాలము మృగములు పక్షులు మొదలగు వానిముఖముల యాకృతినిం బోలినవిగను, ఇనుము మొదలగు లోహములతోఁగాని వానికి ప్రతిరూపకములగు దంతములు కొయ్యలు మొదలగు వానితోఁగాని చేయవలెననియు "సమాహితాని యన్త్రాణి ఖరశ్లక్ష్ణముఖానిచ। సుదృఢాని సురూపాణి సుగ్రహాణిచ కారయేత్" అనువాక్యముచేతగట్టిగల్గినున్నపైన ముఖములుగలవిగను, బలముగలవిగను, చూచుటకందముగను,

పట్టుకొనుటకు సుఖకరముగను యంత్రముల నిర్మాణము జేయవలెనని తెలియవచ్చుచున్నది.

స్వస్తికాదియంత్రముల ప్రమాణము. "స్వస్తికాని అష్టాదశాంగుల ప్రమాణాని సింహవ్యాఘ్రవృకతరక్షు......ముఖాని మసూరాకృతిభిః కీలకైరవబద్ధాని, మూలేఽంకుశవదావృత్తవారాగ్రాణ్యస్థివినిష్టకాని శల్యోద్ధరణార్థముపదిశ్యన్తే" స్వస్తిక యంత్రములు పదునెనిమిది యంగుళముల పొడుగును, సింహము, ఎలుగుగొడ్డు, చిఱుత మొదలగువాని ముఖములంబోలిన ముఖములను గలవిగను, చిరుసెనగబద్దవలెనుండెడి కీళ్ళతో బంధింపఁబడినవిగను, మొదళ్లయందంకుశమువలె వంగినవిగను ఉండవలెను.

ఇట్టి యీయంత్రములను ఎముకలయందు గ్రుచ్చుకొనియున్న ఇనుపమేకులు మొదలగు శల్యములందీయుటకై యుపయోగింపవలెనని తెలుపుచున్నది. స్వస్తికాదియంత్రములవలెనే సందంశయంత్రము లాఱంగుళముల పరిమితిగలవిగను, మాంసము, సిరలు, నరములు, వీనియందుఁ దగులుకొన్న శల్యముల నాకర్షించుట కుపయోగింపవలెననియుఁ జెప్పంబడెను.

నాడీయంత్రములనేక ప్రకారములైనవిగను, ఏకముఖ ఉభయముఖములు గలవిగను, స్రోతోమార్గములు పట్టునంతటి లావుగలవిగను, స్రోతస్సులయందు గ్రుచ్చుకొనియున్న శల్యములను గ్రహించుట స్రోతోరోగములను బరీక్షించుట మొదలగు నానాకార్యముల కనుకూలముగ [illegible] ఉండవలెనని బోధించుచున్నది.

తాలయంత్రములు. పన్నెండు అంగుళముల పరిమాణముగలవిగను చేపలయొక్క పొలుసులవలె నుండునట్టి కొనలుగలవిగను నిర్మితములై చెవులయందును ముక్కునందుఁగల శల్యములు వెలికిఁదీయుటయందు వినియోగింపఁబడుననియు గోచరమగుచున్నది.

శలాకాదియంత్రములయొక్కయు, ఉపయంత్రములగు దారములు, తంత్రులు, చర్మములు, నారలు, పట్టలు, క్షారములు మొదలగు వానియొక్కయు పరిమితి మొదలగునవి వివరముగఁ జెప్పఁబడెను. మఱియు,

“స్వబుద్ధ్యా చాపివిభజేద్యన్త్రకర్మాణి బుద్ధిమాన్ ,
అసంఖ్యేయ వికల్పత్వాత్ శల్యానామితి నిశ్చయః॥”

అను ప్రమాణము ననుసరించి శల్యములస్థితి సంఖ్యాతీతమగుటచేత ననుభవజ్ఞుండును బుద్ధిమంతుండునగు వైద్యుండు ఆయా సమయోచితముల ననుసరించి యంత్రకర్మల నేర్పఱచుకొనవలెనని చెప్పియుండుటచేత యంత్రములచేఁ గలుగుదోషములు మొదలగునవి రాకుండునట్లును యంత్రప్రక్రియల యందు మిక్కిలి సౌలభ్యమును క్రియాకుశలతయును సూచించుచున్నది.

శస్త్రములు. “ వింశతి శ్శస్త్రాణి తద్యథా ”

1. మండలాగ్రము } Knife, saw for incising and scraping.
2. కరపత్రము }

3. వృద్ధిపత్రము 4. నఖశస్త్రము 5. ఉత్పలపత్రము 6. అర్ధధారము 7. ముద్రిక	Razor, nail clipper lancet &c., for incising & excising.
సూచి A 8. త్రికూర్చకము 9 కుశపత్రము 10. ఆటీముఖము 11. శరారీముఖము	Needle, trocar, scissors &c. for exudating and secreting.
12. అన్తర్ముఖము 13. కుఠారిక 14. ఆర 15 వేతసపత్రక 16. వ్రీహిముఖము	Axe, awl, knife needle, &c. for puncturing.
సూచి B 17. బడిశము 18. దంతశంఖు	Hook or angle; dental pincers for extracting solid bodies.
19. ఏషణి	Probe or director for probing.
:20. సూచి	Needle for suturing.

ఈరీతిగ సుశ్రుత సూత్ర 8 అధ్యాయమున మండలాగ్రాదిశస్త్రములు యిరువదియని చెప్పంబడెను.

శస్త్రస్వరూపము.

మఱియు వాగ్భటమున ఆశస్త్రములే "షడ్వింశతిస్సుకర్మార్థ ఘటితాని యథావిధి । శస్త్రాణి రోమవాహీని బాహుల్యేనాంగులాని షట్ । సురూపాణి సుధారాణి సుగ్రహాణిచ కారయేత్ । అకరాలాని సుధ్మాత

సుతీక్ష్ణావ్యక్తితేఽయసి । సమాహితముఖాగ్రాణి సిలాం భోజచ్ఛవీని చ । నామానుగతరూపాణి సదాసన్నిహితాని చ । స్వమానార్ధ చతుర్థాంశఫలాన్యేకైకశోఽపి చ । ప్రాయో ద్విత్రాణి యుంజీత తాని స్థానవిశేషతః ” అను ప్రమాణములచేత శస్త్రములు యిరువదియాఱు విధములనియు అవి విధ్యుక్తప్రకారమున బాగుగా కాచఁబడిన మంచి ఉక్కుతో సుప్రసిద్ధులగువారిచే జేయఁబడినవిగను, రూపమునందు మిక్కిలి మనోహరముగను, మంచిపదును గలవిగను, రోమవాహినులుగను, పట్టుకొనుటకు రమ్యముగను, వంకరలు లేనివిగను, చక్కనిముఖములు మొదళ్ళుగలవిగను, నల్లకలువలవలె తళతళయను మెఱుఁగుగలవిగను ఆయా పేరులకుఁదగినయాకారములుగలవిగను, వాని ప్రమాణములలో సగముగాని నాలవవంతుగాని వాడిగలవిగను, దైర్ఘ్యముచేత నాలుఁగుళముల పొడవుగలవిగను, ఒక్కొకరకములో రెండుమూడుగలవిగను నుండవలెనని తెలియుచున్నది.

ఇటులశస్త్రములరీతియు, ఆకృతియు, కాంతియు, కొలఁత మొదలగునవియు వివరముగ వర్ణింపఁబడెను.

పదునుయొక్క భాగము స్వరూపము పరిమితి.

“తత్ర ధారా భేదనానాం మాసూరీ, లేఖనానా మర్ధమాసూరీ, వ్యధనానాం విస్రావణానాంచ కైశికీ, ఛేదనానామర్ధకైశికీతి.” భేదనకర్మయం దుపయోగించెడు శస్త్రములకు పదునైన కొనచిఱు సగబద్ద

ప్రమాణముగను, లేఖనకర్మయందుపయోగించు శస్త్రముల యొక్క పదునైనకొన సెనగబద్దలో సగముండవలెననియు, గ్రుచ్చుటకును స్రవింపజేయుటకును ననుకూలములగు శస్త్రములయొక్క కొనలు వడ్రుసుకినంత నుండవలెననియు, ఛేదన యోగ్యములగు శస్త్రములయొక్క పదునైనకొన వెండ్రుకలో నర్ధభాగముగలవిగనుండవలెననియు దెలియవచ్చుచున్నది.

పాయనసంస్కారము.

"పాయనమనగా, (Tempering and sterilisation) పా, పానే అనుధాతువువలన బోధ్యమగు నర్థముచేత శస్త్రములను నిప్పులోకాచి క్షారద్రవ, తైల, ఉదకములయం దుంచుట, లేక క్షారద్రవ తైల ఉదకములయందు శస్త్రములనుంచి బాగుగ గాచుట, యని తెలియ వచ్చెడిని. ఛేదనాదిక్రియలు జేయునపుడు ఆయా యవయవ ప్రదేశములను మాంసాదివస్తువులననుసరించి భిన్న భిన్నశస్త్రములనుపయోగింపవలెననియు; అట్లుపయోగించునపుడు శస్త్రములను "పాయన" అను సంస్కారమును జేయవలెననియు నాపాయన సంస్కారముచేత శస్త్రములకు కఱుకు మొదలగు గుణములే గాక కర్మలయందు విశేషాసక్తతయుం గూడ గలుగునని చెప్పంబడెను.

"తేషాం పాయనా త్రివిధా క్షారోదకతైలేషు; తత్ర క్షారపాయితం శరశల్యాస్థిచ్ఛేదనేషు, ఉదకపాయితం మాంసచ్ఛేదనభేదనపాటనేషు, తైలపాయితం సిరావ్యధనస్నాయుచ్ఛేదనేషు"

క్షారపాయనముచేత బాణములు శల్యములు అస్థి మొదలగువాని ఛేదన కర్మలయందు సౌకర్యమనియు, ఉదకపాయనముచేత మాంసము యొక్క ఛేదనమందును పాటనమందును సౌకర్యమనియు, తైల పాయనముచేత సిరలయొక్కయు స్నాయువులయొక్కయు ఛేదనమునకు హితమనియు, శస్త్రములకు పాయనము మూడు విధములుగ విభజింపబడెను.

ఈరీతిగ పాయనసంస్కారము చేయుటచేత శస్త్రములకుంగల దోషములుపోవుటయేకాక కర్మలయందు సౌకర్యమును, ఆధునిక శస్త్రవైద్యులు అవలంబించు క్రిమిజాలనాశకమునుకూడ సూచించుచున్నట్లు తెలియుచున్నది.

ఇరువది విధములగు శస్త్రములకు కర్మలయందు వినియోగము

మండలాగ్రకరపత్రములు ఛేదన లేఖన కర్మలయందును, వృద్ధిపత్ర నఖశస్త్ర ముద్రిక ఉత్పలపత్రిక అర్ధధారలు ఛేదన భేదన కర్మలయందును, సూచి కుశపత్ర ఆటీముఖ శరారీముఖ అంతర్ముఖ త్రికూర్చకములు స్రవింపజేయు కర్మలయందును, కుఠారికా వ్రీహిముఖ ఆర వేతసపత్రములు వ్యధనకర్మయందును, బడిశ దంతశంకువులు ఆహరణకర్మయందును, ఏషణులు ఏషణ అను లోచన కర్మలయందును, సూచులు కుట్టుటయందు నుపయోగింపవలెనని తేటపడుచున్నది.

ఇట్లు శస్త్రముల యాకృతియు కర్మసౌకర్యమును వాని వినియోగమును విపులముగ వర్ణింపబడెను.

శస్త్రచికిత్సలో నూతన సిద్ధాంతము. “ జఠరాది అంత్రములను సస్యసమాన ...
సుశ్రుత, చికిత్స. ...
అ 14. సకలరోగములలో ఉదరరోగములు ...
రంగుకు ప్రవాహము అంత్రములు పనిచేయుట ...
అంత్రప్రతిరోధకరం అతిసారం వాంతులు ...
... అంత్రముల ...
యుక్త ... ప్రమాదకర ... (Intestinal Obstruction) వర్ద్రసావి (Intestinal perforations) యను మహారోగములను ...
కర్మలనాచరించిన పిదప రోగమునకు ... క్రింద రోగాల ...
... నాలుగంగుళములు ...
చీల్చి (Opening of the abdomen) లోపలను అంత్రమును నాలుగంగుళములు మాత్రము వెలికిలాగి (Pulling out only 4 inches of the intestines) అంత్రములను ప్రతిరోధకమునకు ... గాని ... గాని చక్కగా ... అంత్రమును (Opening the intestines) ... బైటకుతీసి లేక ప్రతిరోధమునకు ... తీసి పిదప శస్త్రకర్మ ... ప్రమాదకరము ... అంత్రములను ... పూసి ... ఆ అంత్రములు ...

నుంచి పుండుతోఁగూడిన చీల్పఁబడిన ఉదర చర్మమును సూచీ శస్త్రముచేతఁ గుట్టవలెను.

అదేరీతి పరిస్రావి యనునుదర రోగమునందుగూడ "శల్యముద్ధృత్య అంత్రస్రావాన్ సంశోధ్య తచ్ఛిద్రాంత్రం సమాధాయ కాలపిపీలికాభిః దంశయేత్ ; దష్టేచ తాసాం కాయానపహరేత్ నశిరాంసి. తతః పూర్వవత్ సీవ్యేత్. సంధానంచ యథోక్తం కారయేత్" అని చెప్పినట్లు అంత్రములను బైటికి వెడలించి ఆహారానులగులసి లోనఁ బ్రవేశించిన రాళ్లు గోళ్లు మొదలగు శల్యములను బైటికిఁదీసి చిల్లులుపడి కాఱుచుండెడి అంత్రమును బక్కఁగ శోధనచేసి చిల్లులతోఁ గూడిన ఆ అంత్రము నెప్పటిస్థలమునందుంచి అంత్రమునందు గల రంధ్రసామాన్యము కఱచుకొని యుండునట్లు పెద్దగండు చీమలను దెచ్చి ప్రతిరంధ్రమునకును ఒక్కొక చీమను కఱపించి యాచీమలు కఱచుకొనినతోడనే వానితలలు దక్క తక్కన శరీరములను తీసివేయవలెను. అనంతరము బద్ధగుదమునందు చెప్పిన ప్రకారము నుదరమును కుట్టవలెను.

అక్రమ ప్రసవములయందు శస్త్రకర్మ
(Operations in preter-natural labours.)

(వాగ్భటము. శారీర. అ 2.)

"హస్తపాద శిరోభిర్యో యోనిం భుగ్నః ప్రపద్యతే
పాదేన యోనిమేకేన భుగ్నోఽన్యేన గుదంచ యః॥
విష్కంభౌ నామతౌ మూఢౌ శస్త్రదారణమర్హతః॥

మండలాంగులి శస్త్రాభ్యాం తత్ర కర్మ ప్రశస్యతే
వృద్ధిపత్రం హి తీక్ష్ణాగ్రం నయోనావవచారయేత్ "

గర్భాశయమునందలి శిశువుయొక్క చేతులు పాదములు శిరస్సు వెన్నెముకాలమలయందు మర్థ్యాసముఖమును పొందుటచేతను, లేక ఒకకాలుమాత్రము నిర్గమద్వారము నుండి బయలు వెడలుటచేతను విష్కంభమను మూఢగర్భ సంజ్ఞను పొందిన శస్త్రకర్మకు సాధ్యముగల దనియు; అట్టిశస్త్ర కర్మ ప్రయోగమగు వృద్ధిపత్ర తీక్ష్ణాగ్రములను శస్త్రములచేతం గాక మండలాగ్రమనెడి శస్త్రముచేత శస్త్రకర్మ నాచరింపవలెననియు సూచితమగుచున్నది.

మఱియు "ఉద్వర్త్య శిరఃకపాలాని దారయిత్వా విశోధయేత్ । కక్షోరస్తాలుచిబుకే ప్రదేశేఽన్యతమే తతః । సమాలంబ్య దృఢం కర్షేత్ కుశలో గర్భశంకునా । అభిన్న శిరసం త్వక్షికూటయోర్గండయోరపి" అనుదట శిరస్సంబంధమగు కపాలమును చీల్చి బాహ్య ప్రదేశమునకుదీసి శోధింపవలెను. పిదపం గూటలగు నేత్రములు చంకలు, ఎదురురొమ్ము, గడ్డము మొదలగు ప్రదేశములలో సద్యోగ్నిననను గర్భశంకువను యంత్రము నుపయోగించి యాయవయవములను పైటకిం దీయవలెను.

శిరస్సును ఛేదించునప్పుడు శిశువుయొక్క యుక్తకాలమున గర్భశంకును ఉపయోగించి వెలికిందీయవలెను. మఱియు

"బాహుం ఛిత్వాఽంససక్తస్య వాతాధ్మాతోదరస్య చ। విదార్య కోష్ఠమంత్రాణి బహిర్వా సన్నిరస్య చ । కటీసక్తస్య తద్వచ్చ తత్కపాలాని దారయేత్ " భుజ తగిలియున్న యెడల వాతముచేఁ బొట్టయుబ్బియుండునప్పుడు బాహువులను తెగనఱికి కడుపును పేగులనుజీల్చి వెలికిఁదీయవలెననియు ; నడుమునకు తగులుకొన్నయెడ తొడలను నఱికి ఆ తుంట్లను ప్రచ్ఛేదించి వెలికిఁదీయవలెననియు బోధించుటయేగాక "యద్యద్వాయు వశాదంగం సజ్జేద్గర్భస్య ఖండశః। తత్తచ్ఛిత్వాహరేత్సమ్యక్ రక్షేన్నారీంచ యత్నతః" ఇత్యాదిప్రమాణములవలనను వాతముచే నేయేభాగము నిర్గమనద్వారనిరోధమును జేయునో ఆయా భాగమును తునకలు తునకలుగా నఱికి వెలికిఁదీసి ప్రయత్నముచే గర్భిణిని సంరక్షింపవలెననియు బోధించెను.

శస్త్రచికిత్సల కనుకూలములగు యంత్రములు, శస్త్రములు, క్షారములు మొదలగునవి వివరముగఁ జెప్పుటచేతను; వానివాని స్వరూపములను భేదములు మొదలగువానిని నిరూపించుటచేతను, శస్త్రచికిత్సలకు నావశ్యకములగు సామగ్రుల నన్నింటిని శస్త్రకర్తకుఁ బూర్వమే సిద్ధము చేసికొని యుంచవలెనన్న సుశ్రుత సూ॥ 8 అధ్యాయము బోధించుట చేత నిక్కాలము వారలవలెనే పదార్థములనన్నిటి నొకటొకటిఁ జేర్చియుంచుకొనుచుండుట తెలియవచ్చుచున్నది. ఇట్లు గ్రహింపఁబడిన యంత్రశస్త్రాది సామగ్రులను ఆయాయవస్థాభేదములు

చేత నాటనే శస్త్రములను యంత్రములను ఉపయోగించునట్టి
ననెడి విధమెఱుఁగనేని వారి వారి సంఘాధ్యక్షులను ప్రశ్నించినయెడ చేత
నేర్పాటుచేయఁబడినట్లు ఉపయోగించుచుండిరి.

మఱియు ప్రస్తుతకాలమందు గనబడిన యూరోపియను శస్త్ర-
శస్త్రచికిత్సను ప్రాచీనహిందూమతముయొక్క శస్త్రచికిత్సను విచా-
రించినయెడల సర్వసాధనములు సంపూర్ణముగ శస్త్రచికిత్సావిధా-
నములచే గ్రంథములందునున్నట్లున్నవిగాని కేవల నూతనా-
విష్కృతములుగా నున్నట్లు కానరావు. మఱియు నాశస్త్రచికిత్సా-
లలో గొన్ని

1. రాచపుండ్లు Carbuncles.
2. అశ్మరి Stone in the bladder.
3. అర్శోరోగము Piles.
4. అంతర్విద్రధులు { Abeess in the liver, intestines, heart &c.
5. నేత్రరోగములు Eye diseases.
6. గళరోగములు Thorat diseases.

మొదలగు వానియందును వాటికింగల శస్త్రచికిత్సా ప్రావీణ్య-
మును జూపఁగడఁగిన రెండువేల సంవత్సరములకుఁ బూర్వమే
యింతటి యంత్ర శస్త్రసామగ్రిలోఁ జికిత్సా నైపుణ్యమున్న
యాయంత్ర శస్త్రసామగ్రులలో భేదములు కల్పించి తనయనుకూ-
లముగ శస్త్రచికిత్సయను నానావిధములని నిర్ణయించి శస్త్ర-
కర్తల నాదరించుచుఁ బ్రోత్సహించుచు మేలుచేయుచుండెడి

నిక్కాలపువారలకు మిగుల నాశ్చర్యమనుటకు సందేహమే మియు లేదు.

ఆకులు అలములచేత మానములను గాపాడుకొనుచుండిరను చరిత్రకారు లుద్ఘోషించు నాయనాగరిక కాలముననే మన ఆర్యులు శస్త్రచికిత్సలయందు నిక్కాలపు శస్త్రచికిత్సలకన్న నున్నతస్థానము నందినట్లు పైవాక్యముల నెఱుంగందగు. మఱియు శస్త్రయంత్రాది సామగ్రులచేతను శస్త్రకర్మలయందలి నిపుణతచేతను గూడికొనియున్న ఆయుర్వేదశస్త్రచికిత్సలే లుప్తములుగాక క్రమముగఁ బరంపరలచే లక్ష్యలక్షణములతో నింతకాలమునకు ననుసరింపఁబడియుండి వచ్చిన యెడల నవియెంతటి మహోన్నత పదవియందియుండునో చెప్పఁజాల.

మఱియు సుశ్రుత సూత్రస్థానమందలి. 17. 18. 20. 21. 22. 23. 24. 25. 26. 27. అధ్యాయములను చరకమున చికిత్స 13 వ అధ్యాయమును. వాగ్భటసూత్ర. 26. 27. 28. 29. 30. అధ్యాయములను ఒకసారి అయినను చూచిన పురుషుఁడు ఆర్యులకు శస్త్రచికిత్సయందు ప్రవేశము లేదను బుద్ధిమాలిన్యమును నిశ్చయముగ విడనాడఁ గలఁడని దృఢముగ జెప్పఁగలను.

ఇట్లు సమగ్రమగు సనాతన శస్త్రచికిత్సల నన్నిటిని జుగుప్సాకరములని తలఁచి యన్యాయముగ నిరక్షరకుక్షులగు మంగలులపాలుచేసిన మనబుద్ధి వైచిత్ర్యమున కేమనవచ్చును!

రసశాస్త్రము, ప్రయోజనము. మూఁడవదియగు నాస్యాదిగా ప్రత్యేక విశిష్టమగు చికిత్సాశాస్త్రమును సృష్టించినది రసశాస్త్రమనఁగాఁదే నదుల్తున్న నాగార్జునాది మహాసిద్ధులచే విరచితములగు "రసార్ణవ రసరత్న సముచ్చయ రసరత్నాకరము" మొదలగు గ్రంథములన్నియు తాంత్రికయుగమున నావిర్భవించినవి యందున్నట్లు వైద్యశాస్త్రముల నంతటి ప్రసిద్ధమగు నున్నవి. ఆ తాంత్రికపద్ధతి ప్రతిపాదితమగు గ్రంథములలో నిందలి ములు కేవలరోగ నివృత్తిసాధనములను మాత్రమే గాక ప్రపంచభోగ్యములును, మహాసిద్ధి ప్రాప్తిహేతువులుగను వజ్రవైడూర్యాది రత్నములయొక్కయు సువర్ణముయొక్కయు నిర్మాణమును తెల్పుచే దృష్టాంతముగ ఐహిక సుఖానుభవానంతరము శాశ్వతమగు పరసుఖమునకుఁగూడ మార్గదర్శియగు సాధనసముదాయము లోహసిద్ధి దేహసిద్ధినిఁగూడ కలిగించునదియు దానిచేత జీవన్ముక్తి గల్గుననియు సిద్ధాంతీకరించిరి.

రసశాస్త్రము.

1. రసఖండము — Chemistry.
2. చికిత్సాఖండము — Treatment with metals and their preparations.
3. రసాయనఖండము — Science of Reguvoration.
4. మంత్రఖండము — Science of Charms, Talismans, Incantations.
5. వాదఖండము — Alchemy.

అను నైదువిధములుగ రసశాస్త్రము విభజింపఁబడెను.

రసఖండము—భూధాతు ... ప్రక్రియలు ... మొదలగు

ఖనిజపదార్థములు, బంగారు, వెండి, ఇనుము మొదలగు లోహములు, వజ్రములు, వైడూర్యములు, ముత్యములు, మొదలగు రత్నములు, వీనియొక్క యుత్పత్తిభేదములు, స్వరూపము, మొదలగు వానిని వర్ణించుచున్నవై పదార్థములు చికిత్సోపయోగ్యములగునట్లు వాని

1. శుద్ధి = Purification.
2. మారణ = Oxidisation.
3. సత్వపాతన = Extraction of Metals.
4. ద్రుతులు = Liquid extractions.

అను నాలుగువిధములైన పరిణామములను, శోధనమారణాదుల కావశ్యకములగు యంత్రములు మూసలు మొదలగువానిలక్షణములను, వానిపరిభాషలను బోధించు భాగము.

చికిత్సాఖండము—శోధనమారణ సత్వపాతన ద్రుతులచేఁ బరిణామరూపమగు అభ్రక సువర్ణ లోహాదిపదార్థముల చేతను తత్తద్రోగనాశకములగు నౌషధముల బోధించు భాగము.

మంత్రఖండము—మంత్రములచే జ్వరాదిరోగ శమనమును, అపస్మారాది మానసిక రోగనాశమును బోధించు భాగము.

వాదఖండము—వజ్రములు, వైడూర్యములు, పద్మరాగములు మొదలగువానిని నిర్మాణముచేయు విధానమును, బంగారును, వెండిని చేయువిధానమును బోధించుభాగము.

రసాయనఖండము—వ్యాధిసామాన్యమును పోనాడి ముదిమి రాకుండునటుల ఔషధ ప్రయోగములను, శుభ్ర గాలి గమనమున కనుకూలములను కాయకల్ప ప్రయోగములను, దేహసిద్ధిని, జీవన్ముక్త్యుపాయములను బోధించుభాగము.

ఈరీతి నష్టఖండములను విస్తారముగ విషయములతో బెక్కు గ్రంథములు వ్రాసియున్నవి.

వైద్యఖండ, శస్త్రఖండ, రసాయన ఖండములందలి విషయము లిక్కాలమున్నవారికి సరిగ యుక్తములుగఁ దోఁచుచున్నను ప్రకృతము మానవుని నాడి మూలమైన విషయములతోనగు

కృత్రిమవజ్రములు = Artificial diamonds.
జర్మన్ సిల్వర్ = German Silver.
కన్నడియాన్ గోల్డు = Canadian Gold.

ఆకాశ యానము మొదలగునవి క్రీస్తుకు వెన్కటి నాఁటి వారి నతి శయోక్తులని యెవ్వరు నూహింపఁజాలరని తెలియఁజేయను

తక్కిన రసఖండపు చికిత్సాఖండముల విషయము సర్వజన సామాన్యముగ నిర్వివాదాంశమే. ఈ రసశాస్త్ర విషయముగ లను గురించి డాక్టర్, పి. సి. రాయిగారు వ్రాసిన హిందూ కెమిస్ట్రియను పుస్తకమును చూచిన నిది చక్కఁగ తెలిసికొన గాఁగలదు.

కాయచికిత్స యొక్క ఔన్నత్యము, శ్రైష్ఠ్యము.

ఆర్యులు చిరకాలమునకు పూర్వమే, చికిత్సా శాస్త్రమున మిగుల ఖ్యాతిగాంచిరనియు, అనాత్రేయోత్పత్తి గలవారనియు పాశ్చాత్య

విద్వద్వైద్యప్రకాండు లనేకులు ఒప్పుకొనిన యభిప్రాయము లలోఁ గొన్నిటిని సూచించెదను. "లండను కింగ్సు కాలేజిలో నుండు ఎం. డి. యఫ్. ఆర్ లండు యాల్. యస్. ఉపపదధారు లగు బి. యఫ్. రాయలు దొరవారను ప్రఖ్యాత తత్త్వశాస్త్రపండి తులిట్లు సెలవిచ్చిరి: "ఇప్పటి వైద్యశాస్త్ర శాఖలుగానున్న యనేక విషయములను గురించి హిందువు లాదికాలమునందే యనేకవిధములగు చికిత్సలను ప్రయోగములతోఁ గనిపెట్టిరని కూడఁ జూపఁజాలిన హిందువుల నైపుణ్యమును వారిశాస్త్రము యొక్క ప్రాచీనతయు, అసాధారణోత్పత్తియుఁ దెలుపుచున్న వని నాయభిప్రాయము". మఱియు, ప్రొఫెసర్, హొరేస్ హేమన్ విల్సన్, సర్, హంటర్ విలియం. కర్నల్ క్లార్కు ఐ. యమ్. యస్, సర్జన్ జనరల్. కలకత్తా. కర్నల్ కింగు. ఐ. యమ్. యస్, సర్జన్ జనరల్. బర్మా. మొదలగు పాశ్చాత్య వైద్యపుంగవులు కూడ స్తుతించుచుందురు సనాతనమును బొందిన యాయుర్వేద చికిత్సాశాస్త్రము ఇతరశిల్పశాస్త్రాదులవలెనే యనేక కారణములచేత క్రమక్రమముగ క్షీణించుచువచ్చెను.

అట్లు క్రమక్రమముగ క్షీణించుచు వచ్చినను చికిత్సాశాస్త్రమనునది యితరతర్కవ్యాకరణాది శాస్త్రములవలెగాక ప్రాణ సామాన్యమునకును నాధార భూతమగు శరీర సంరక్షణమునకత్యావశ్యకమైనదగుటచేత లుప్తదశను బొందుచున్న దైనను ఆర్య విద్యలయందు ప్రేమకల కొందఱగు దేశీయుల

చేతను నానాకాలములయందలి ప్రభువులచేతను నానా కాలములను గొంత కొంత గ్రంథరచనలోఁ గాపాడుటచేత నిరాఘాటముగ నిట్టి సంస్కృతాయుర్వేదము మాయమగుట కవకాశ మైనది.

ఆయుర్వేదోజ్జీవనము. ఇటీవల శ్రీగానశీలోనున్న యాయుర్వేద చికిత్సాశాస్త్రము శ్రీమన్మహారాజ్ఞీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ విక్టోరియా చక్రవర్తిని గారియొక్క రాజ్యారంభకాలము నుండి శ్రీ రాజ్ఞీ గారి రాజ్యతంత్రాది ప్రజ్ఞలచే నానా కాలములయందును సంస్కృతవిద్యల నభివృద్ధి చేయుటచేతను, ఆయుర్వేద చికిత్సాలయాది విద్యాస్థానములను కలిగింపఁగా నా వాస్తవ్యులగు నాయుర్వేద చికిత్సక శిరోమణులును విఖ్యాతి బొందిన శ్రీ శ్రీ భిషగ్వరులును కవిరాజ ... కవిరత్నము, ఆయుర్వేద విజ్ఞాన కవిరాజ ... కవి రంజనులు మహోపాధ్యా యులను రాజకీయ గౌరవబిరుదములు నొసంగుటచేతను తిరుగ నాయుర్వేదమునకుఁ దేశములయందాదరణము గనుట కవకాశమైనది.

మరియు 775 క్రీస్తుశకమునను బాగ్దాదు అరబ్బు వారు సుశ్రుతము, చరకము, మాధవనిదానము, అను విఖ్యాత వైద్యగ్రంథములను వారి యరబ్బీ భాషయందు మును ... పరివర్తన చేసిరి, వారినుండి గ్రీకు దేశీయులు వారి ... భాష మార్చుకొనిరి ... రోమకు ...

విల్సన్ దొరవార్లచే దేశోపకారమునకై వ్రాయబడిన చరిత్రలవల్లఁ దెలియుచున్నటులనే యిక్కాలపు శాస్త్రాభిమానులగు మహనీయులు నాయుర్వేదీయ గ్రంథములను బెంగాళి, హిందూస్థాని, మహారాష్ట్ర, ఆంధ్ర, కర్నాట, ద్రావిడాది దేశభాషలలో భాషాంతరీకరించుటయేగాక నాంగ్లేయభాషయందుఁగూడ భాషాంతరీకరింపఁబడి పెక్కుగ్రంథములుముద్రితములై యుండుటచేతఁ గేవలభరతఖండవాసులకేగాక ఇంగ్లండు మొదలగు దేశీయులుకూడ దెలిసికొనుటకు అవకాశ మైనది.

కలకత్తారాజ్యమున నాయుర్వేదాభివృద్ధి.

ఈవిధముగ నభివృద్ధికివచ్చుచున్న యాయుర్వేదీయ చికిత్సలను బంగాళాదేశమునందు గత వత్సరమునఁ గీర్తిశేషులైన వారగును ఆయుర్వేద నిధియనంబరగు వారునగు మహామహోపాధ్యాయ కవిరాజ ద్వారకానాధసేన్ కవిరత్నముగారిసాటిలేనిగురువర్యులును, సర్వ తంత్రస్వతంత్రులును, చరకచతురాననులని ఖ్యాతిగాంచిన శ్రీగంగాధరకవిరాజులవారు వంగదేశమునకు వన్నెతెచ్చి చరకసుశ్రుతాది గ్రంథములకు జక్కని వ్యాఖ్యానములు రచించి దేశమునకు మహోపకారమును జేసిరి. మఱియు శాస్త్రసామాన్యమున వారికింగలయసమానపాండిత్యముచేత తర్క వ్యాకరణసాంఖ్య ధర్మశాస్త్రాదులకుఁగూడ వ్యాఖ్యానములు రచించి శాస్త్రసామాన్యమును శిష్యులకు బోధించిరి. ప్రాచీనమైన శాస్త్రమగు నాయుర్వేదశాస్త్రమును ఇక్కాలపు ఆయుర్వేద మహోప

దేశకులని ఖ్యాతిగాంచిన శ్రీ మహామహోపాధ్యాయుల వార్లకును, రాజేంద్ర కవిరాజ మొదలగు వార్లకును లక్ష్య లక్షణములుగ బోధించుటచేతను వారి శిష్యపరంపరలనుండి బంగాళాదేశమునందును నాప్రాంత దేశములయందును నాయుర్వేదము వ్యాపించుట కవకాశముగలిగి యున్నతస్థితికి వచ్చుచున్నయది.

బొంబాయి రాజ్యమున నాయుర్వేదాభివృద్ధి.

బొంబాయియందు గడచిన 13 సంవత్సరములుగ భారతభూషణ ఆనరేబిల్ డాక్టర్. సర్. బాలచంద్రకృష్ణ కే. టి. యల్. యమ్. జే. పి, డాక్టర్. దశముఖ్, యమ్. డి. డాక్టర్. పోపట్ రాం. యల్. యమ్. యస్. జే. పి. మొదలగువారలచే నొకయాయుర్వేద విద్యాలయము స్థాపింపఁబడి యందు లక్ష్యలక్షణ పురస్సరముగ నాయుర్వేదమును బోధించుటకు శేషముగ పాశ్చాత్య చికిత్సలయందలి యనాటమీలోనగు భాగములనుగూడఁ జెప్పి బోధించుటవలన నాయుర్వేదప్రచారము బొంబాయియందును నాప్రాంత్యములయందును వ్యాపించుచున్నది.

మఱియు పై యాయుర్వేద విద్యాలయమున నుత్తమ పరీక్షయందుత్తీర్ణులైన వారిలోఁ గొందఱగు స్వదేశ సోదరీమణులుకూడ నుండుటచే నాయుర్వేద ప్రచార మధికముగ నున్నదని వేఱుగఁ జెప్ప నక్కఱలేదు.

మఱియు నీ యాయుర్వేదము నింక నెక్కుడుగ వ్యాపింపఁజేయవలెనని బద్ధకంకణులైన డాక్టర్ సర్. బాలచంద్ర కృష్ణకేళ్కరు గార్లయొక్కయు, ఆయుర్వేదమహోపాధ్యాయ శంకరదాజి శాస్త్రిపదెగార్లయొక్కయు, ప్రోత్సాహబలముచేతను బొంబాయినగర సమీపమునందు గోదావరీమహానదికి జన్మస్థానమునదగిన పంచవటీ క్షేత్రమును ప్రసిద్ధి వహించిన నాసికపురమునందు శ్రీశ్రీశ్రీ దర్భాంగ సంస్థానాధీశులగు మహాసాగబిల్ రామేశ్వర సింగు మహారాజుల వారియాధిపత్యము క్రిందను శ్రీశ్రీశ్రీ బరోడామహారాజులవారిపరిపోషణము ననుసరించిన శ్రీసయాజీ ఆయుర్వేద విద్యాపీఠమను నొక మహాసభను స్థాపించి యాసభాముఖమున నాయాప్రాంతముల నాయుర్వేద వైద్యులకును వైద్యమునకును మిగుల ప్రోత్సాహము చేయుటచేత నాయుర్వేద చికిత్సలు శాస్త్రముకూడ బొంబాయియందును మధ్యరాష్ట్రమునందును శాఖోపశాఖలుగ నల్లుకొనుట కవకాశమైనది.

చెన్నరాజధాని యందలియాయుర్వేదాభివృద్ధి.

చెన్నపురియందు శ్రీకన్యకాపరమేశ్వరీసభావారు సుమారు 12 సంవత్సరములకు పూర్వమాయుర్వేద వైద్యశాలను 7 సంవత్సరములకు పూర్వమాయుర్వేదకాలేజిని స్థాపించి యిప్పటి రోగాదులకు రోగపరిహారమును జేయించుటయే కాక పంజాబ్ బెంగాల్ హైదరాబాద్ మైసూరు మొదలగు దూర దేశములనుండి

వచ్చి విద్యాభ్యాసము చేయు విద్యార్థులకు విద్యార్థి వేతనము లొసంగి ఆయుర్వేదమును అభివృద్ధిపూర్వకముగ బోధించుటకు తోడు డాక్టరు. శ్రీరంగాచారిగారు ముదలియారు. యమ్. ఆర్. సి. పి. అండు యమ్. గోపాలస్వామి, యమ్. డాక్టరు యమ్. వెంకటసామినాయుడుగారు, యమ్. బి. సి. యమ్. గాల్లొటు క్రియు సాహాయ్యముచేత నాంగ్లేయ చికిత్సయందలి అనాటొమి, ఫిజియాలజి, మిడ్వైఫరి, మెటీరియా మెడికా, పేథాలజి, కెమిస్ట్రి, ఫిజిక్సులతో గూడ నాయుర్వేద విద్యాదానము చేయించుటచేతను, ఆనరబిల్ జస్టిస్. వి. కృష్ణసామయ్యర్. బి. ఎ, బి. ఎల్, గారు చెన్నపురిలో శాఖాభూతమగు మైలాపూరునందు నాయుర్వేద వైద్యశాల పాఠశాలలను స్థాపించి చికిత్సాదాన వైద్యదానములు చేయుటచేతను చెన్నరాజధానియందు నాయుర్వేదము వ్యాపించి పలుదెసల సత్ఖ్యాతిగాంచుచున్నది.

కేరళదేశమున నాయుర్వేదాభివృద్ధి.

మలెయాళదేశమునందలి అనంతశయనము, కొచ్చి, కల్లికోటు ముదలగు సంస్థానాస్థాన వైద్యవరులచేతను ఆయా సంస్థానాధిపతులచేతను నెనిమిదివత్సరములకుపూర్వము "ఆర్యవైద్యసమాజము" అను నొక వైద్యసభ స్థాపింపబడి దానినుండి విద్యాభ్యాసము చేయువార్లకు సాహాయ్యములచే విద్యాదానము చేయుచు సంవత్సరమునకొకసారి యుక్తప్రాంతిక ప్తసములలో [illegible]

మున నావైద్యసామాజకులు చేరి యుత్తీర్ణులగు విద్యార్థుల కుత్సాహజనకమగు బహుమానముల నిచ్చుచు వైద్యవరులకు నమితసంతోషమగునట్లు అనేక విషయముల నుపన్యసించుచు నార్యవైద్యమునభివృద్ధి చేయుచున్నారనుటచేత మళయాళదేశమునందుఁగూడ నాయుర్వేద మభివృద్ధి గాంచుచున్నది.

కర్ణాటదేశమున నాయుర్వేదాభివృద్ధి.

దక్షిణాపథమందలి యార్యవిద్యలకెల్ల ముఖ్యస్థానమని నుతికెక్కిన కర్ణాటరాష్ట్రమునకు రాజధానియైన మహీశూర నగరమున శ్రీ శ్రీ కృష్ణరాజ ఒడయార్ బహద్దర్ జి. సి. యస్. ఐ. మహారాజులుగారు ఇదివరలో నన్నిశాస్త్రముల నుద్ధరింప నుద్దేశించి మహాపాఠశాలను స్థాపించి శాస్త్రసామాన్యముల నభివృద్ధికిఁ దెచ్చినటులే యాయుర్వేదమునుకూడ నభివృద్ధి చేసినదేఁగాక ప్రకృతము తతోప్యధికముగ నభివృద్ధి చేయఁదలఁచి యందుకై యొక యాయుర్వేదకాలేజీని గతవత్సరమునస్థాపించి యందు విద్యార్థులకు నాయుర్వేద విద్యాభ్యాసముతోపాటు అనాటమి ఫిజియాలజి మొదలగు నాంగ్లేయచికిత్సాభాగముల బోధించి యందుత్తీర్ణులైన వారిచే నారాష్ట్రమునందలి కుగ్రామ సామాన్యమునఁగూడ నాయుర్వేద చికిత్సాప్రచారము జేయ బద్ధకంకణులైన శ్రీమన్మహారాజులవారియెడల మనమందఱము కృతజ్ఞతకలవారలమైయుండవలెను! ఆయుర్వేద ప్రచారమునకు మార్గదాయకులైన శ్రీమన్మహీశూర మహారాజు

లుగా నిదివరకే యూరపు సంస్థానాధిపతులుగూడ నానా రాజ్యముల నాయుర్వేదకళాశాలలు వైద్యశాలలు స్థాపించి ప్రచారముచేసినచో నాయుర్వేదముకీర్తి శీఘ్రముగాఁ సర్వత్ర వ్యాపించుననుట కావంతయైనను సందేహముగలదా?

సర్వత్రాయుర్వేదాభివృద్ధి.

మఱియు బరోడా, జయపూరు, గ్వాలియరు, ఉదయపూరు, కాశ్మీరు మొదలగు రాజ్యముల యందు ఆయాసంస్థానాధిపతులచేత సంస్కృతవిద్యాభ్యాసము నభివృద్ధిచేయఁబడుచున్నప్పటికి నాయుర్వేద శాస్త్రము మాత్రము విద్యార్థులకుబోధింపఁబడుచు కేవలము శాస్త్రముమాత్ర మభివృద్ధిచేయఁబడుచుండుటయును వెల్లడియగుచున్నది. ఐనను బరోడా మొదలగు రాజ్యాధిపతులు లక్ష్యలక్షణ ప్రధానమగు నాచికిత్సా శాస్త్రమును లక్ష్యమును బోధింపఁదలంచుటఁ గనుఁగొనవలయును.

అధికముగనశించిన యాయుర్వేదాంశములు.

చికిత్సాశాస్త్రము కేవల పఠనమాత్రము చేతను కేవలాభ్యాస మాత్రముచేతను కూడ ప్రయోజనము లేనిదిగనున్నది. ఐనను కేవల ఔషధైకసాధ్య చికిత్సలుమాత్రము కొంతవఱకు లక్ష్యలక్షణములుగు పరంపరలకొలఁదిగా నడచుచున్నవి. శస్త్రసాధ్యచికిత్సలకు మాత్రము లక్షణముగొంత దెలిసియున్నను అభ్యాస భాగము కేవలము సుశ్రుతగ్రంథమునందలి చరిత్రమాత్రావశిష్టమైయున్నది. మఱియు ప్రత్యేక స్వతంత్ర చికిత్సలని ప్రసిద్ధ

చెందిన, కన్నులు, చెవులు, ముక్కు, గొంతు, మొదలగు శాలాక్య తంత్ర చికిత్సలు లక్షణ జ్ఞానము కొంతయుండినను అభ్యాసపరంపర సుప్రసిద్ధుండగు ఆ విదేహమహారాజుగారి తోడనే గతించినట్లుండుటచేత స్వప్నావస్థయందుఁగూడ మన వారికి శాలాక్య తంత్రములగు నేత్రాది చికిత్సలు ప్రత్యేక చికిత్సలని గోచరముగాకుండుట యాశ్చర్యముగాదు.

మఱియు ప్రసవశాస్త్ర శారీరశాస్త్ర విషశాస్త్రాదు లన్ననో యాయుర్వేదమున విపులముగనున్నను అయ్యవి ఇక్కాలపు వైద్యబ్రువులకు ఆకాశకుసుమంబులుగాఁ దోఁచుచున్నయవి.

ఓషధితత్త్వ శాస్త్రము గుణపాఠములన్ననో ఆటవికపు పద్యములఁబోలి వల్లించుటలో పర్యవసన్నములగుచున్నవి.

రసశాస్త్రమునందలి మొదటిఖండములోఁ జేరిన ఖనిజ పదార్థములు వాని శోధనమారణాదులలో కొంతజ్ఞానమున్నను యంత్రాదినిర్మాణములు, వానినుండి రసశోధనాదులు, రసాయననిష్ఠ, ఘుటికానిర్మాణము, వాదఖండమునందలి రత్నాది నిర్మాణము మొదలగు ప్రక్రియలు కైవారములను జూపెడు భట్రాజుల వాక్యావళులకన్నను నీచస్థితిలో నున్నయవి.

ఆయుర్వేద మహిమ.

చిరకాలమునకు పూర్వము లక్ష్యలక్షణములతోఁ బ్రఖ్యాతిగాంచిన చికిత్సాశాస్త్రము ప్రకృతము పెక్కువిషయములయందు మనవారికింగల జ్ఞానము

లుప్తమగుచున్నను కేవలము గ్రంథ సాహాయ్యములతోఁ గూడ పామరులగు చికిత్సకు లనువారిచే నుపయోగింపఁబడు సామాన్యపుమందులు ప్రయోగములును వ్యాధులను నివృత్తిచేయుటంతో సర్వోత్తమములని సుప్రసిద్ధ పాశ్చాత్య వైద్యవరులచేఁగూడఁ గొనియాడఁబడుచుండు నాయుర్వేదము యొక్కయు అందలి చికిత్సాపద్ధతులయొక్కయు మహిమను స్థాపింపఁ జాలును. ఇట్టి సద్వైద్యప్రముఖులచే నుపయోగింపఁబడు మందులయందలి యోగములకే యుక్తి గౌరవమున్న నాయుర్వేదవైద్యమును సాకల్యముగ లక్ష్యలక్షణములతోడ నభ్యసించినచో నాటికిని వ్యాధిగ్రస్తమైనను విఘ్నములు నొందదని యూహించుట యబ్బురమా?

ఆయుర్వేదము నభివృద్ధిచేయు మార్గములు.

చిరకాలమునుండి భారతవర్షమున మిక్కిలి ఖ్యాతి గాంచిన శస్త్రచికిత్స ప్రసవచికిత్స మొదలగు చికిత్సలను మరల వృద్ధిచేయవలెనన్నచో బరస్పర మాత్సర్యముల విడనాడి పాశ్చాత్యులవలెనే గురుముఖమున లక్ష్యలక్షణములుగ నాయుర్వేద చికిత్సల నభ్యసించి మనలను కేవల మభ్యాసభాగమునకే లుప్తమగు గగనకుసుమములంబోలియున్న శస్త్రాది చికిత్సల నన్నిటిని ప్రకృతమాయాప్రశస్త చికిత్సలయందు లక్ష్యలక్షణముల ననుసరించు ప్రసిద్ధిఁ జెందిన పాశ్చాత్యవైద్యపుంగవుల సాహాయ్యముచే నభ్యసించిన నాయుర్వేదము శస్త్రాది చికిత్సాంగములయందు

అచిరకాలములోపలనే మహోన్నతస్థితికిఁ దేఁగల మనుటకు సందేహాము లేదు.

ఇట్లు పాశ్చాత్య చికిత్సకుల సాహాయ్యముచే నభ్యసించి అంతట తృప్తిఁజెందక ప్రతిక్షణకాలమున నాంగ్లేయ వైద్యవరులు నవీన నవీన విషయములనెట్లు ఊహాలచేఁ గనుఁగొని లక్ష్యలక్షణములతో సిద్ధాంతపఱచుచుందురో అటులే "ఆచార్యస్సర్వ చేష్టాసు లోకఏవహి ధీమతః" అను శుక్రాచార్యోక్తిని స్మరించుచు మహాజనుల పద్ధతుల నవలంబించి నవనవ విషయములయందు బుద్ధిని ప్రవేశింపఁజేసి క్షణకాలమును గూడ వృధావ్యయముచేయక విద్యార్జనయందాసక్తులుగానుండుట ముఖ్యకర్తవ్యమైనదిగా నెంచుకొని ప్రత్యహాముం దాము జేయు నభ్యాసనంపత్తిచేత సంపాదించిన క్రొత్తక్రొత్త విషయములను ప్రచారపత్రములమూలమున ప్రచురపఱచి పలుదేశములయందలి పండితులచర్చకవకాశమును గలుగంజేసి సిద్ధాంతములను గ్రంథరూపముగ నేర్పఱచుటయుఁ గలిగిన నాయుర్వేదము మరల మహాపదవికి రాఁగలదని వేఱుగ నుక్కిచెప్పవలెనా?

ఆయుర్వేదాభిమానులకు విజ్ఞాపనము.

ఓ భారతీయులారా! ఆర్య సంతతివారమైన మనము మనల దేశ, కాల, ఆచార, ప్రకృతి, మొదలగువానికి కొంచమైనను విరోధములేకుండ మనదేశముయొక్క శీతోష్ణ స్థితుల ననుసరించి నిరామ

యుఁడగు భగవంతుని సృష్టియగు మానవుల శరీరములు చేత సృజింపఁబడిన ధర్మార్థకామమోక్షములనెడు చతుర్విధ పురుషార్థములకు సాధనభూతమైన యారోగ్యభాగ్యమున కనుకూలమగు శస్త్రాది చికిత్సాంగములతో నొప్పుచున్న ఆయుర్వేదము నభివృద్ధిచేయుటలోఁ దగుసాహాయ్యము లొసఁగువారికిఁ బురముల పట్టణములయందు నాయుర్వేదాభివృద్ధికై స్థాపింపఁబడియున్న యాయుర్వేదవిద్యాశాలా కళాశాలా సభలకును దమ్ముల సేసినట్టి వైద్యశాలకళాశాలలను స్థాపించుచు శిష్యులగు నాయుర్వేదీయ గ్రంథములను ముద్రించుచు సాధ్యమగు సంతసమున నాయా దేశభాషలలో సులభశైలిని గ్రంథములను వ్రాసి ప్రచారము చేయుచు మనసోదరీ సోదరులను నాయుర్వేదమునం గలిపి మనయావజ్జీవితకాలము స్వస్థగాత్రులమై యాయురారోగ్యములతో నుండునటుల నాశీర్వదించుచుండవలె నని యాపరాత్పరుని యందు కృతజ్ఞతగలవాఁడనై యుండవలెనని సకల సహృదయ విధేయుఁడనై విన్నవించుచున్నాఁడను.

ఆయుర్వేద మార్తాండ, భిషఙ్మణి పండిత

డి. గోపాలాచార్యుల వారిచే ఆంధ్రీకరింపబడిన ఆయుర్వేద గ్రంథము.

మాధవనిదానము.

అనేక వ్యాఖ్యాతల యభిప్రాయములతోడను, చరకసుశ్రుత వాగ్భటాదుల మతములతోడను, వ్రాయబడినది.

1. వైద్యుల సహాయము లేకయే సులభముగ వ్యాధులను గుర్తింపనటుల జేయుటయందు దీనినిమించిన గ్రంథమింకొకటి లేదు,

2. జ్వరము, అతిసారము, పాండు, నంజు, మొదలగు 100 ప్రధాన వ్యాధులయొక్కయు, వాని అంతర్భూతములగు 1000 రోగములయొక్కయు పుట్టుటకు కారణములను, అవి రాబోవు లక్షణములను, వాని నిజస్వరూపములను, విశేషముగ వ్యాపించు రీతులను, వాని సంఖ్యాభేదములను, సాధ్యాసాధ్య లక్షణములను, వ్యాధులు కుదరకపోవుటను సూచించెడు ఉపద్రవములను, ఇట్టి యనేక విషయములనన్నింటిని ఈగ్రంథము విపులముగ సూచించుచున్నది. ఈ గ్రంథము సంస్కృతమున గల మధుకోశ, ఆతంకదర్పణము, పంజిక, మొదలగు వ్యాఖ్యానముల ననుసరించియు భాషాంతరీకరింపబడినది. సామాన్యముగ వ్రాయబడిన ఆంధ్రటీకవలెగాక అనేకవిషయములతో నిమిడియున్నది. సంస్కృతము రానివారికిని,ఆంధ్రభాష సామాన్యముగ వచ్చినవారికిని, వైద్యసామాన్యులకును మిక్కిలి యుపయోగము.

3. ఉపోద్ఘాతమునుబట్టి ఆయుర్వేదముయొక్క ప్రాముఖ్యము, సత్సంప్రదాయము చక్కగ విశదమగును. రాయల్, అక్టవో, 50 పౌనులు గ్లేసుకాగితములమీద సుందరముగ ముద్రింపబడి రమారమి 600 పుటలు కలిగియున్నది.

వెల, పోస్టుఖర్చులుగాక రు. 3-0-0.

ఆయుర్వేద మార్తాండ, భిషఙ్మణి,

పండిత డి. గోపాలాచార్యులు, ఎ. వి. యస్.,

ఆయుర్వేదాశ్రమం, 55-ఆచారప్పన్ వీధి, జార్జిటవున్,

చెన్నపట్టణము.

Telegraphic Address "PANDIT", MADRAS.

శ్రీరస్తు.

భరతఖండమునందలి కలకత్తా, బొంబాయి, బనారస్,
మొదలగు పట్టణములయందు జరిగిన చిత్రవస్తు మహాప్రదర్శనములయందు
బంగారు పతకములను, మొదటితరగతి యోగ్యతాపత్రములను
శ్రీ శ్రీ శ్రీ గద్వాలమహారాణి గారినుండి మహా[illegible]ములతో
బంగారు పతకములను బొందిన
ఆయుర్వేదమార్తాండ, భిషక్శ్రీ
పండిత డి. గోపాలాచార్లు, ఎ. వి. యస్., గారిచేత,
శాస్త్రోక్తముగ తయారుచేయబడిన

ఆయుర్వేదీయౌషధములు.

ప్రమేహభంజని.

మధుమేహము, బహుమూత్రములను ప్రమేహవ్యాధులను బోగొట్టి, యెట్టి యవస్థలోనయినను రోగికి క్షేమ నివారణమును కలుగజేయుటను సిద్ధము జేయబడిన నిరుపద్రవమును నిశ్చయమునగు నౌషధము. ఈ యౌషధమువలన గుణమును గాంచిన గొప్పవారనేకులు దీనివలన తమకు కలిగిన అధిక ప్రయోజనమును కృతజ్ఞతా పూర్వకముగ చెప్పుకొనుచున్నారు. వెల రు. 2—8—0.

వజ్రదంతచూర్ణము.

ప్రతిదినము దంతధావనము జేసినయెడల, దంతములనుండి రక్తము కారకుండ జేసి, దంత సంబంధమగు నితర వ్యాధులను నిర్మూలముచేసి దంతమూలములకు మిగుల దారుఢ్యము గలుగజేయును. డబ్బా 1-కి-4 అణాలు.

మృగమదవటి.

కస్తూరి బలవర్ధమయినదిగ సర్వత్ర యంగీకరింపబడి యున్నది. ఈ మాత్రలుగల ఒక సీసా ప్రతికుటుంబములో నుండవలసియున్నది. సకాలములో నీ మాత్ర లుపయోగింపబడిన యెడల జ్వరమును రాకుండ జేయవచ్చును. మరియు జలుబు, రొమ్ముపడిశము, సన్నిపాతములను పోగొట్టును-
వెల సీసా 1-కి రు. 1.

పూజ్యపాదవటి.

నరములయొక్క జాడ్యస్థితినిబట్టి శరీరములో కలుగు నొప్పులకిది యాశ్చర్యకరమయిన యౌషధము. మరియు పక్షవాతములను, చచ్చువాతములను, నిర్మూలముచేయును. హృదయమునకు మిక్కుటముగు బలమును గలుగజేయును. వెల సీసా - 12-అణాలు.

పంచాననలేపనము.

ఈ యౌషధము తామరను శుభ్రముగ పోగొట్టి, గడవకుండ నుపయోగించిన యెడల, తిరిగి యెప్పటికి పొడచూపకుండ చేయును. ఈ తరగతిలో చేరిన తక్కిన యౌషధములవలె నిది బట్టలను చెడగొట్టునది కాదు.

వెల డబ్బా 1-కి 8-అణాలు.

సుఖవిరేచనవటి.

మీరెక్కడికయినను ప్రయాణము చేయవలసియున్న యెడల, ఈ యౌషధము నొక సీసాను కూడ నుంచుకొనవలయును. మాత్ర మినపగింజకంటె నధిక ప్రమాణముండదు. అసహ్యములేకుండ సేవించదగినది. మలబద్ధకమును నివారించి శరీరమును ఆరోగ్యస్థితియందుంచును. పసిబిడ్డలుకూడ నుపయోగింపనగును. వెలసీసా 1-కి 8-అణాలు.

అజీర్ణపంచాననము.

అజీర్ణమువల్ల కలిగెడు అనేకవ్యాధులలో జ్వరము, నిద్రలేకపోవుట, రొమ్ములో బరువు, నిస్త్రాణ, బలహీనము, కడుపునొప్పి మొదలగునవి కొన్ని మాత్రమయియున్నవి. మా యజీర్ణపంచాననము అజీర్ణమును పోగొట్టుటకు రాజౌషధము. కడుపులో భారముగ నున్నపుడు దీనిని ఉపయోగించుకొని, క్షణకాలము సౌఖ్యమును గాంచుడు. వెల డబ్బా 1-కి రు. 1.

జీ వా మృ త ము.

బలహీనమును పోగొట్టి, వ్యాధులను రాకుండ జేయుటకు అమోఘమైన యౌషధరాజము. ఇయ్యది తేలికయగు లోహములతో కూడినదిగాన రక్తవృద్ధినిజేసి బలమునుగలిగించి, నిస్త్రాణలను రూపుమాపి, శరీరపాటవమును యధాస్థితికి తెచ్చుటలో అద్వితీయమైనది. వెల సీసా 1-కి రు. 3.

తాంబూల వటి.

ప్రతిదినము తాంబూలముతో నుపయోగించుటకు నిర్దేశింపబడినది. మిక్కిలి బలమును కలుగ చేయుటయే గాక, తాంబూలమునకు మంచి ఘుమఘుమ నిచ్చును. నోటిదుర్గంధమును పోగొట్టి, కంఠనాళములకును స్వరమునకును మిక్కిలి సహాయము చేయును. 50 మాత్రలుగల సీసా 8 అణాలు.

కేశప్రసాధన తైలము.

శిరస్సు చల్లబడునట్లు చేసి వెండ్రుకలు రాలిపోకుండ నిగనిగలాడునట్లు వృద్ధిచేసి, అకాలమున నెరయకుండునట్లు చేయును. మగవారును స్త్రీలును దీని నుపయోగించుటచే కలిగెడు లాభము అనిర్వాచ్యము. వెల సీసా 1 కి రు. 1.

వృష్యయోగము.

శరీరమునకు పుష్టివృద్ధిని బలమును కలుగ చేయుటయందు ఈ ద్రవ్యము శ్రేష్ఠమయినదని సర్వత్ర యంగీకరింపబడియున్నది. మనసునకు, మెదడునకును నరములకును ప్రధానావయవములకును పటుత్వమును, రక్తవృద్ధిని, వృషణబలమును కలుగజేయుట దీనికి [illegible].

వెల డబ్బా 1 కి రు. 1—4—0.

భృగు వటి.

రెండుమూడుపూటలలో శరీరమునుండి పోగొట్టి మూత్రస్థానమునుండి [illegible] ప్రసాదము నొసగును. దీర్ఘకాలమునుండి బాధించుచున్న వ్యాధులందు వారము దినములు సేవించిన రోగిని మిక్కిలి మంచి స్థితికి తెచ్చుట నిస్సంశయము.

వెల 24 మాత్రలుగల సీసా 1 కి రు. 1—8—0.

అమృతామూలక తైలము.

దేహమునకును మెదడునకును మంచిబలమును, నేత్రములకు చలువను, వెండ్రుకలకు వృద్ధిని, స్నిగ్ధత్వమును, కాంతిని కలుగజేయు అభ్యంగన తైలము. దీనివలన తలనొప్పులు, మంటలు, ఒంటితలనొప్పులు మొదలగు శిరోవాతములు తగ్గిపోవుట, దురదలు తగ్గుట, శరీరకాంతి మొదలగు గుణములన్నియు నివారణమగును. విద్యార్థులకు బుద్ధిబలము నుపకరించి కార్యము చేయు ప్రతివానికిని సర్వదా పెట్టుకొనదగినది. సీసా 1 కి 14 అణాలు.

అ శో క వ టి.

స్త్రీల దురవస్థలను తొలగించుటకు అమూల్యమయిన యౌషధము. ఋతుసంబంధమగు నొప్పులను, ఇతరజబ్బులను, గర్భాశయములు పలు విధకారణములచే చెడుటవలన నేర్పడిన సమస్తవిధ వ్యాధులను మొదలంట రూపుమాపుటలో నిస్సందియము. వ్యాధి నివారణమయిన పిదప గర్భోత్పత్తియు సుఖప్రసవమును ఈ యౌషధ సేవవలన నేర్పడుచున్నవి.

వెల సీసా 1-కి 12-అణాలు.

సిద్ధగంధక రసాయనమ్.

కుష్టు వ్యాధులను బోగొట్టుటలో అమోఘమయినది. రక్తశుద్ధిని చేయుటయందీ యౌషధమునంగల అత్యద్భుతమగు గుణమునుబట్టి చర్మ వ్యాధులన్నియు కొద్దిరోజులలో యౌషధసేవవలన నివారణమగుచున్నవి. ఏడుదినముల యౌషధమునకు వెల రు. 2—8—0.

మానసోల్లాసిని.

విశేషపరిశ్రమమువల్లను విచారమువల్లను మనోవ్యాధులమువల్లను మెదడు బలహీనమయిన వారికి పరమోపకారమయినది. మనోబుద్ధి దాఢ్యములను బలపరచుటయందు నిరుపమానమయినది. పరీక్షలకు చదివెడు ప్రతివారును దీనిని సంపాదించి యుపయోగించుకొనవలయును.

వెల సీసా 1-కి రు. 2—8—0.

ర క్త శో ధ క.

సవామేహములచేతను, రసదోషములచేతను, యింకననేక కారణముల చేతను, చెడిపోయిన రక్తమును శుభ్రపరచును. పుండ్లు, చీడ, తామర, మేహపొడలు, మొదలగు చర్మదోషములను నిర్మూలముచేయును. నోటిపూతలను, అపుడపుడువచ్చు కండ్లకలకను బోగొట్టును. వెల బుడ్డి రు. 2-8-0.

అ బ లా సం జీ వి ని.

(స్త్రీలకుగలుగు మదమూర్ఛలకు సిద్ధౌషధము.)

యువతులగు స్త్రీలకు ననేక కారణములచే గలుగు అపస్మారములను, మూర్ఛలను, గర్భాశయదోషములను, మరియు స్త్రీలకుం గలుగు పలువిధ మనోవికారములను, బోషణమును, గర్భిణీ స్త్రీలు దీనిని సేవించిన,

గర్భాశయమునకు మిక్కిలి బలమును, సుఖప్రసవమును, గలుగఁజేయును. గర్భిణీ స్త్రీలకు గలుగు వాంతులను, కడుపులోమంటలను, పాండురోగమును బోగొట్టును. మఱియు, ఇత్యాది స్త్రీలకేకాక మనుజసామాన్యముగ సంభవించు మార్గములను అపస్మారములనుకూడ నశింపజేయును. వెల బుడ్డి రు. 1-8-0.

వృశ్చికదంశ నివారిణి.

తేలుకుట్టినచోట దీనిని పూసినయెడల, 5 నిముషములలోనే కుట్టిన చోటకూడ బాధను లేకుండునట్లు చేయునని అనేకులు మహాశయులు గొనియాడుచున్నారు. బళ్లారి, నెల్లూరు వగైరాల వారలేగాక, బెంగుళూరు, బర్మా, మొదలగు దూరదేశీయులుకూడా, తేలుకాటునకు నింతకంటె మేలైన మందు లేదని సాక్ష్యమిచ్చుచున్నారు. వెల బుడ్డి రు 0—8—0.

జంబీరరసాయనము.

(పైత్యములకు మంచిది.)

నోటనీళ్లూరుట, తలతిరుగుట, రొమ్మునొప్పి, రొమ్ములోమంట, కడుపులో త్రిప్పుట, వాంతియగుట, పసరువెళ్లుట — ఈ మొదలగు పైత్యవికారములకు మిగులమంచిది. మఱియు, పైత్యాధిక్యములకు, గర్భిణీకి కలుగు పైత్య వికారములకు, మిక్కిలి గుణకారి. వెల బుడ్డి రు 0—6—0.

చ్యవనప్రాశ.

(ఉబ్బసములకు, రోగములకు, బలమునకు ముఖ్యము.)

ఉబ్బసము దగ్గులను, క్షయదగ్గులను, సామాన్యపు పొడిదగ్గులను, రొమ్ముపడిశము వలన కఫము జాస్తిగానుండుటను, నివర్తిజేయును. రొమ్మునకు, ఊపిరితిత్తులకు, బలమును కలిగించును. క్షయరోగులంతటివారి కసమాన పుష్టిని శరీరమునకు శక్తిని, కలిగించును. బాలురును, వృద్ధులునుగూడ సేవించదగును. బలమునకు దీనికొను చాపనాశనంటె వేయిరెట్లు పనిచేయును. ఉబ్బసము వగయిరాలను రానీయక కాపాడును. వెల టిన్ను రు. 2—8—0.

చందనాసవ.

మూత్రనాళపు మంటలను, మూత్రద్వారమునుండి యనేక కారణములచే ననేకవిధములుగ కల్గుబడి స్రావములను, రక్తముసుము శ్వేతముసుము రోగములను, బహుమూత్రములను, నాభిరోగములను, శరీరతాపములను పోగొట్టును. వెల బుడ్డి రు. 1—8—0.

అశ్వినీ వటి.

(అన్ని విధ జ్వరములకు రామబాణము.)

ప్రతిదినము వచ్చెడి జ్వరములను, దినమువిడిచి దినము వచ్చెడి జ్వరములను, వర్షాంతములవరకు విడువని జ్వరములను, బల్లలతో కూడిన జ్వరములను కూడ నతిశీఘ్రములో మాయము చేయును. వెల బుడ్డి రు. 0—12—0.

చంద్రకలా.

(తలనొప్పులను మాయము చేయును.)

ఒంటికణత నొప్పులు, అన్నివిధములగు తలనొప్పులు, పడిశము, రొమ్ము పడిశము, కళ్లె, దగ్గు, సామాన్యవాపులు, కీళ్లవాపులు — మొదలగు వాటి యందు దీనిని రుద్దినతోడనే, బాధ మాయమగును, ఇది ప్రతియింటనుండ దగిన కుటుంబౌషధము. వెల బుడ్డి రు, 0—8—0.

మకరధ్వజ.

రోగసామాన్యములను రాకుండ చేయుటయందును, అనేక కారణముల చేత బలహీనతనొందిన వారికి బలమును కలుగజేయుటయందును, హిందూ వైద్యశాస్త్రమున నింతటి ఖ్యాతిగలమందు వేరొకటి లేదు. నియ్యాగి, బంగారు మొదలగు మిక్కిలి విలువగల పదార్థములచేత తయారుచేయబడినది.

వెల, తు 1-కి రు 24—0—0 ; 7 రోజుల మందు రు 1—0—0.

సిద్ధ మకరధ్వజ.

పై మందువలెనే, అత్యధికమగు బలమును, మెదడుకు నరములకు శక్తిని, కలిగించును. మరియు నపుంసక దోషములను కూడ పోగొట్టును. నియ్యాది; ముత్యములు, బంగారు, మరియు యితర లోహములతో చేయబడిన యమూల్యౌషధము. వెల, తు 1-కి రు 80-0-0 ; 7 రోజులమందు రు 5-0-0.

నారాయణ తైలము.

పక్షవాతములు, చచ్చువాతములు, కీళ్లనొప్పులు, వాపులు, శిరోవాతములకు, దీనిని పైనరుద్దుటచేత నిర్మూలము చేయును. వెలబుడ్డి రు 2—8—0.

నాడీవ్రణాంతక.

నారికురుపులకు వజ్రాయుధమువంటిది. గొప్పవారలనేకులు దీనిని యుపయోగించి దీనిపేరు సార్థక మనిరి. వెల బుడ్డి రు 0—12—0.

సూతికాంగ రసాయనము.

(గర్భిణీ స్త్రీలకు సంజీవి.)

గర్భిణిస్త్రీలకు అనేక రోగములచే సంభవించు వాంతులు మొదలగు వ్యాధులను, బలహీనమును, పోగొట్టును. మరియు గర్భస్థశిశువునకు బలమును కలుగజేయును. అధిక ప్రయాసచే ప్రసవించు స్త్రీలకును, గర్భాశయమునది దోషములను తీసి సులభముగ ప్రసవము చేయుటయే, గర్భిణీ స్త్రీలపాలిటికి సంజీవని యిదియే. వెల బుడ్డి కి 1—8—0.

నారాయణతైలం.

శరీరమునకు బలము చేయును ముఖ్యము. నోటి పంటి, ముఖ్య, పంటి, గుండె నొప్పులకు అమోఘమైనది. సకలవిధ్ధులకుగూడ బలమును కలుగజేయును.

వెల టిన్ను కు 1—8—0.

నేత్రధార.

కండ్లకలక, మంటలు, పుసికట్టుట, నీరుకారుట, మసక, మొదలగు వానిని పోగొట్టును. వెల బుడ్డి కి 0—8—0.

సూతిశూల సంహారిణి.

శూలనొప్పులను, చిరకాలాజీర్ణములను, వాంతులను, పోట్లను. కడుపుకుంగలుగు వాయుశూలను, త్రిశూలను మొదలగు. అజీర్ణములను, శూలలనునివృత్తి చేసి, రక్తమును వృద్ధి చేయును. వెల బుడ్డి కి 0—12—0.

వా సా రి ష్టం.

జలుబుతో గూడినట్టి గాని, జలుబు లేనట్టి గాని దగ్గులను శమింపచేయును. క్షయరోగులకు, గొంతుసంబంధములకు, ఊపిరితిత్తులకు చేరిన ప్రతి వ్యాధికిని, రక్తపిత్తమునకును, గత్తిముకంటిది. వెల బుడ్డి కి 1—0—0.

సూ ర ణ పా క ం.

రక్తముతో గూడిన మూలశంకను అత్యంతముగా నణచును, మరియు మొలలతో గూడిన మూల బాధ్యమును నివృత్తిచేయును. వెల టిన్ను కు 2-0-0.

స్వర్ణక్షీర వ్యాధిహరణి.

చిరకాలమునుండియున్న అజీర్ణవాతములకు అమోఘమైనది. కడుపుబ్బరములను, పులితేపులను, పోగొట్టును. 7 రోజులమందు కు [illegible]

స్వర్ణవంగం.

శుక్లనష్టములకు, స్వప్న స్ఖలనములకు, సంజీవివంటిది. మఱియు చిరకాలపు శగరోగములను ధ్వంసము చేయును. 7 రోజులమందు వెల రు 4-0-0.

శ్వాసనివారక.

ఊపిరి ఆడక, ఉక్కిరి బిక్కిరిగాను అతి ఘోరముగ బాధపడు ఉబ్బస రోగులు దీనిపొగ నాఘ్రాణించినతోడనే, సూర్యోదయముచే మంచు మడిసినటుల ఉబ్బసము మడసిపోవును. వెల బుడ్డి రు 0—8—0.

వ్రణరోపణి.

గజ్జి, చీడ, పాసినపుండ్లు, కాలినపుండ్లు, వీనిని నిస్సంశయముగ నిర్మూలము జేయును. వెల డబ్బా రు 0—4—0.

వసంత కుసుమాకరం.

బహువిధ మూత్రవ్యాధులకును, మూత్రమందలిగల తీవ్ర దోషములకును, ఆర్యవైద్యశాస్త్రమున సుత్తమతమమని ఘంటాపథముగ జెప్పంబడుచున్నది. మఱియు, మధుమేహ బహుమూత్రవ్యాధులచే గలుగు రాబోవు కురుపులను రాకుండజేయును. గుండెకాయకును, నరములకును, బలమునిచ్చుటలో దీనికి సరిపోల్చుటకు మాకు గోచరముగాకున్నది.

వెల తు 1-కి రు 80—0—0 ; 7 రోజులమందు రు 5—8—0

పోస్టేజి వి. పి. ద్వారా ఖర్చులు కొనువారే భరించవలెను.

మావద్ద ననేక వ్యాధులకు ఔషధములు సిద్ధముగనుండును.

కోరువారికి క్యాటలాగుచితముగా పంపబడును.

ఆయుర్వేదమార్తాండ, భిషఙ్మణి
పండిత డి. గోపాలాచార్యులు, ఎ. వి. యస్.
టెల్లిగ్రాఫ్ అడ్రస్ "పండిట్" మదరాస్.
ఆయుర్వేదాశ్రమం, 55 ఆచారప్పన్ వీధి, జార్జిటవున్, మదరాస్.